విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

# సర్వ శిక్షా అభియాన్,
# ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

# సంగ్రహణాత్మక మూల్యాంకనం
## (Summative Evaluation)

నిర్దిష్ట కాలపరిమితికి నిర్ధారించిన అంశాల ఆధారంగా ఆశించిన భాషా సామర్థ్యాలను ఎంత మంది పిల్లలు సాధించగల్గుతున్నారు? లేదా ఒక విద్యార్థి ఎంత మేరకు సామర్థ్యాలను పొందాడో తెల్సుకోడానికి దోహదపడేది సంగ్రహణాత్మక మూల్యాంకనం. సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని సాధారణంగా రాతపరీక్షల ద్వారా, మౌఖిక పరీక్షల ద్వారా నిర్వహిస్తారు.

# సంగ్రహణాత్మక మూల్యాంకనం, ప్రశ్నపత్రం రూపొందించడానికి సూచనలు

- బట్టీపట్టి రాయడానికి, జ్ఞాపకం ఉంచుకొని రాయడానికి బదులు సొంతంగా ఆలోచించి రాసేలా ప్రశ్నలు ఉండాలి.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని దైనందిన జీవితంలో అన్వయించి జవాబులు రాసేలా ప్రశ్నలు ఉండాలి.

- రెండు గంటల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నపత్రం తయారు చేసుకోవాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం 50 మార్కులకు ఉంటుంది.
- సామర్థ్యాల వారీగా కేటాయించిన భారత్వం ప్రకారం రాతపరీక్షకు ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.

- మౌఖిక పరీక్షకు కేటాయించిన మార్కులను మినహాయించి భారత్వపట్టిక ప్రకారం రాత పరీక్షకు ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.
- వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస వంటి సామర్థ్యాలలో పిల్లల స్థాయిని మౌఖిక పరీక్ష ద్వారా అంచనా వేయాలి.

- ఒక సామర్థ్యానికి సంబంధించిన ప్రశ్నలన్నిటినీ ప్రశ్నపత్రంలో ఒకే దగ్గర ఇవ్వాలి.
- ప్రాజెక్టు పనులను ప్రశ్నపత్రంలో ఇవ్వరాదు.

# సామర్థ్యాలవారీగా మౌఖిక, రాత పరీక్షల భారత్వం

| క్ర.సం | సామర్థ్యాలు | 1, 2 తరగతులు | |
|---|---|---|---|
| | | మౌఖిక పరీక్ష | రాతపరీక్ష |
| | | మార్కులు | మార్కులు |
| 1 | వినడం, మాట్లాడడం ప్రశంస | 10 | - |
| 2 | ధారాళంగా చదవడం, అవగాహన చేసుకోవడం | 05 | 10 |
| 3 | స్వీయరచన | - | 20 |

# సామర్థ్యాలవారీగా మౌఖిక, రాత పరీక్షల భారత్వం

| క్ర.సం | సామర్థ్యాలు | 1, 2 తరగతులు | |
|---|---|---|---|
| | | మౌఖిక పరీక్ష | రాతపరీక్ష |
| | | మార్కులు | మార్కులు |
| 4 | సృజనాత్మకత | 5 | - |
| 5 | పదజాలం వ్యాకరణాంశాలు | - | - |
| 6 | మొత్తం | 20 | 30 |

# సామర్ధ్యాలవారీగా మౌఖిక, రాత పరీక్షల భారత్వం

| క్ర.సం | సామర్థ్యాలు | 3, 4, 5 తరగతులు | |
|---|---|---|---|
| | | మౌఖిక పరీక్ష | రాతపరీక్ష |
| | | మార్కులు | మార్కులు |
| 1 | వినడం, మాట్లాడడం ప్రశంస | 5 | – |
| 2 | ధారాళంగా చదవడం, అవగాహన చేసుకోవడం | 05 | 10 |
| 3 | స్వీయరచన | - | 15 |

# సామర్ధ్యాలవారీగా మౌఖిక, రాత పరీక్షల భారత్వం

| క్ర.సం | సామర్థ్యాలు | 1, 2 తరగతులు | |
|---|---|---|---|
| | | మౌఖిక పరీక్ష | రాతపరీక్ష |
| | | మార్కులు | మార్కులు |
| 4 | సృజనాత్మకత | - | 5 |
| 5 | పదజాలం వ్యాకరణాంశాలు | - | 10 |
| 6 | మొత్తం | 10 | 40 |

# ప్రశ్నల స్వభావం : 1, 2 తరగతులు

**చదవడం : చదవడానికి 2 రకాల ప్రశ్నలు ఇవ్వాలి.**

- మొదటి రకం ప్రశ్నలు అక్షరాలకు, పదాలకు సంబంధించినవిగా ఉండాలి.
- రెండవది పదంలో తారుమారైన అక్షరాలను సరిచేసి రాయడం.

## రాయడం : రాయడానికి 4 రకాల ప్రశ్నలు ఇవ్వాలి. ఇవి కూడా లక్ష్యాత్మక ప్రశ్నలు ఉండాలి.

- మొదటి రకంలో ఐదు ప్రశ్నలు అక్షరాలకు సంబంధించినవిగా ఉండాలి.
- రెండవ రకం ఐదు ప్రశ్నలు పదాలకు సంబంధించినవిగా ఉండాలి.
- మూడవ రకం ప్రశ్నలు వాక్యాలు సంబంధించినవిగా ఉండాలి.
- నాల్గవ రకం ప్రశ్న దేని గురించైననా సొంతంగా వాక్యాలు / పేరా రాసేలా ఇవ్వాలి. లేదా లఘు సమాధాన ప్రశ్నలు ఇవ్వవచ్చు.

# ప్రశ్నల స్వభావం : 3, 4, 5 తరగతులు

**ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం :**

- పేరా / గేయం ఇచ్చి పేరా ఆధారంగా ప్రశ్నించేలా ఉండాలి.
- రెండవ రకం ప్రశ్న పదాలు, వాక్యాలు, పేరాలు మొదలగునవి చదువగలుగుతున్నారా లేదా పరీక్షించడానికి అనువుగా ఉండాలి.

# ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన) :

- రాయడం అంటే పిల్లలు సొంతంగా తమ ఆలోచనలను, భావాలను రాయగలగడం. కాబట్టి బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నలు ఉండాలి. (Open ended Questions) పిల్లలు తమ అభిప్రాయాలను రాయగలగాలి.

# సృజనాత్మకత

- పిల్లలు సొంతంగా కవితలు, కథలు, గేయాలు సంభాషణలు, నినాదాలు... వంటివి రాయడం, పొడిగించడం చేయడానికి వీలుగా వివిధ వ్యవహార రూపాల్లో ప్రశ్నలు ఉండాలి.

# పదజాలం / భాషాంశాలు

- వీటిలో పదజాలానికి, భాషాంశాలకు వేరు వేరుగా ప్రశ్నలు ఇవ్వాలి.

# 6, 7 8 తరగతుల విద్యాప్రమాణాలు

- వినడం ఆలోచించి మాట్లాడడం
- ధారాళంగా చదవడం అర్థం చేసుకొని వ్యక్తీకరించడం
- స్వీయరచన
- పదజాలం
- సృజనాత్మకత
- ప్రశంస
- భాషాంశాలు (భాషకు గురించి తెలుసుకుందాం)

# సంగ్రహణాత్మక మదింపు - భారత్వ పట్టిక

- సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం మొత్తం మార్కులు 100
- మౌఖిక పరీక్షకు 10 మా॥
- రాత పరీక్ష 90 మా॥
- మౌఖిక పరీక్షలో పరీక్షించాల్సిన సామర్థ్యాలు - మార్కులు

1. వినడం ఆలోచించి మాట్లాడడం - 5 మా॥
2. ప్రశంస - 5 మా॥

# సంగ్రహణాత్మక మూల్యాంకనం -
# రాత పరీక్షలో సామర్థ్యాల వారీగా ప్రశ్నల వివరాలు
# (భారత్వ పట్టిక)

| | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| ధారాళంగా చదవడం అర్థం చేసుకోవడం | 20 | 3 రకాలు (లక్ష్యాత్మకం) | 1. 1. పరిచిత గద్యం ఇచ్చి, 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (5 మార్కులు)<br>2. పరిచిత పద్యం ఇచ్చి, 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (10 మార్కులు)<br>3. అపరిచిత గద్యం / గేయం / పద్యం ఇచ్చి, 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (5 మార్కులు<br>❖ ఇందులోని ప్రశ్నలు అవగాహనను పరిశీలించేవిగా ఉండాలి. |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం -
# రాత పరీక్షలో సామర్థ్యాల వారీగా ప్రశ్నల వివరాలు
# (భారత్వ పట్టిక)

| | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| ధారాళంగా చదవడం అర్థం చేసుకోవడం | 20 | 3 రకాలు (లక్ష్యాత్మకం) | 1. 1. పరిచిత గద్యం ఇచ్చి, 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (5 మార్కులు)<br>2. పరిచిత పద్యం ఇచ్చి, 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (10 మార్కులు)<br>3. అపరిచిత గద్యం / గేయం / పద్యం ఇచ్చి, 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (5 మార్కులు<br>❖ ఇందులోని ప్రశ్నలు అవగాహనను పరిశీలించేవిగా ఉండాలి. |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం -
# రాత పరీక్షలో సామర్థ్యాల వారీగా ప్రశ్నల వివరాలు
# (భారత్వ పట్టిక)

| | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| స్వీయరచన | 30 | 2 రకాలు<br>1. వ్యాసరూప<br>2. లఘు | 1. 3 వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి. రెండింటికి సమాధానం రాయమనాలి. (20 మార్కులు)<br>2. 6 లఘు సమాధాన ప్రశ్నలు ఇవ్వాలి. ఐదింటికి సమాధానం రాయమనాలి. (10 మార్కులు)<br>❖ ఇందులోని ప్రశ్నలు పిల్లలు బట్టీపట్టి రాయడానికి బదులుగా సొంతంగా రాసే విధంగా ఉండాలి. |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - రాత పరీక్షలో సామర్థ్యాల వారీగా ప్రశ్నల వివరాలు (భారత్వ పట్టిక)

| | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| సృజనాత్మకత | 20 | అభ్యాసం పొందిన వ్యవహార రూపాలు | 1. ఇందులో 3 ప్రశ్నలు ఇవ్వాలి. రెండింటికి సమాధానం రాయమనాలి. (20 మార్కులు) |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం -

# రాత పరీక్షలో సామర్థ్యాల వారీగా ప్రశ్నల వివరాలు (భారత్వ పట్టిక)

| | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| పదజాలం - భాషాంశాలు (పదజాలం / వ్యాకరణాంశాలు) | 20 | 2 రకాలు<br>1. పదజాలం<br>2. వ్యాకరణాంశాలు (లక్ష్యాత్మకం) | ❖ ఇందులో రెండు భాగాలలో ప్రశ్నలు ఇవ్వాలి.<br>1. పదజాలానికి సంబంధించిన లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (10 మార్కులు)<br>2. భాషాంశానికి సంబంధించిన లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (10 మార్కులు) |

# భాషాబోధన - ఉద్దేశ్యాలు

- భాషాభ్యసనం ద్వారా ఆలోచనాశక్తి, కల్పనాశక్తి, సృజనాత్మకతను అభివృద్ధి పరచడం.
- తమ అవసరాలకు అనుగుణంగా భాషను వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించడం.
- వ్యక్తి ఉన్నతకు అవసరమయ్యే వివేచనా శక్తిని కల్పించడం.

# భాషాబోధన - ఉద్దేశ్యాలు

- పదజాలం, భాషాంశాలపై అవగాహన పెంపొందించడం - సందర్భోచిత వినియోగంపై పై పట్టుసాధించడం.
- విన్న చూసిన అంశాలను అర్థం చేసుకొని ప్రతిస్పందించడం.

# భాషాబోధన - ఉద్దేశ్యాలు

- చదివిన అంశాలను అర్థం చేసుకొని వ్యక్తీకరించడం, వివరించడం, విశ్లేషించడం అనుభవాలను అభిప్రాయాలను వ్యక్తీకరించడం.
- స్వీయరచన, సృజనాత్మకత సామర్థ్యాలను పెంపొందించడం.

# భాషాబోధన - ఉద్దేశ్యాలు

- పఠనం ద్వారా ఆనందానుభూతి, రసానుభూతిని పెంపొందించడం
- పిల్లలను స్వతంత్ర పాఠకులుగా పెంపొందించడం.